www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -46 శుక్రవారం 16 మే 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## కాళేశ్వరం ఆలయ పర్యాటక అభివృద్ధికి
# రూ.200 కోట్లు
## సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

- కాళేశ్వరం వద్ద సిఎం, మంత్రుల పుణ్యస్నానం
- సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి
- కాళేశ్వరం ఆలయ అభివృద్ధికి రేవంత్ రెడ్డి సంకల్పం
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళిక
- అభివృద్ధికి రూ.200 కోట్ల వరకు కేటాయింపు



**కాళేశ్వరం,మే15ప్రజావినికిడి:** కాళేశ్వరం ఆలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయ సమగ్రాభివృద్ధికి అవసరమైతే రూ. 200 కోట్ల వరకు నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల్లో భాగంగా నిర్వహించిన హారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మిగతాది 2లో...

## రాష్ట్రపతి,గవర్నర్లను
# ఎలా ఆదేశిస్తారు?




- ఈ అధికారం మీకెవరిచ్చారు?
- రాజ్యాంగంలో అలాంటి ప్రొవిజన్ ఉందా?
- రాష్ట్రపతి,గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు
- తమిళనాడు గవర్నర్ కేసులో తీర్పుపై అభ్యంతరం
- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి
- ధర్మాసనం సమాధానం ఇస్తుందా అన్న ఉత్కంఠ

˘మిళనాడు గవర్నర్ విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు.

2లో.

# యాపిల్ కు ట్రంప్ మోకాలడ్డు

భారత్‌లో యాపిల్ విస్తరణ వద్దని టిమ్‌కుక్‌కుచెప్పా
అక్కడ ఐ ఫోన్ల తయారు చేయడంనాకు ఇష్టం లేదు
భారత్‌లో వ్యాపారంకష్టమని చెప్పా
దోహాలోఅమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలనవ్యాఖ్యలు
సున్నా సుంకాలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న
విదేశాంగశాఖ మంత్రి జైశంకర్



2లో.

# కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్దరించండి

- యధాతథ స్థితి కొనసాగించకుంటే జైలుకెళ్లక తప్పదు
- భూములపై మరోమారు విచారించిన సుప్రీం
- విచారణ జూలై 18కి వాయిదా వేసిన ధర్మాసనం




**న్యూఢిల్లీ,మే15ప్రజావినికిడి:** : హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. మిగతాది 2లో...

## అతివల పర్యటనపైనా
# రాజకీయమా
కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు
సబితమ్మకు ఇప్పుడు తెలంగాణ గుర్తుకు వచ్చిందా
మండిపడ్డ మంత్రి సీతక్క



2లో.

# మీ దుష్ప్రవర్తనతో అధికారులకు శాపం

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** కంచగచ్చిబౌలి భూముల వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూర?త్వం వల్ల అధికారులు జైలుకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇక్కడ పర్యావరణ విధ్వంసానికి తాను బాధ్యుడిని కాదని రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదని రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలన్నారు. సీఎం దుష్ప్రవర్తనతో తెలంగాణ ప్రభుత్వ అధికారులను సుప్రీంకోర్టు హెచ్చరించిందన్నారు. కంచగచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. వందల బుల్డోజర్లతో ధ్వంసం చేసిన కంచె గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలని లేకుంటే రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవన్నారు.కంచె గచ్చిబౌలి భూములను అమ్మి పది వేల కోట్ల రూపాయల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మకద్రోహమేనని, సెలవుదినాల్లో బుల్డోజర్లను పంపి అడవులను ధ్వంసం చేయడం ముమ్మాటికి పర్యావరణ చట్టాల ఉల్లంఘనేనని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్య చర్యల ఫలితంగా పర్యావరణానికి తీవ్ర



నష్టం కలిగిందన్నారు. కంచె గచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడాల్సిందేని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తాను సృష్టించిన విధ్వంసానికి, తన బాధ్యతారాహిత్యానికి, చేసిన పది వేల కోట్ల స్కాంకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## 8వేల కోట్ల ఫీజు
# బకాయిలు
తక్షణమే చెల్లించి ఆదుకోండి
సిఎంకు బండి సంజయ్ లేఖ



2లో.

# రాష్ట్రపతి,గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు?

న్యూఢిల్లీ,**మే15ప్రజావినికిడి:**
తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియాపరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. ఆర్టికల్ 200 కింద బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్‌కు అందుబాటులో ఉన్న రాజ్యాంగ ఎంపికలు ఏమిటి? ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణాధికారం వినియోగించడం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361 పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించు కునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా?గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలా? ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందు గవర్నర్, రాష్ట్రపతి ఆర్టికల్ 200, 201 ప్రకారం తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమైనవేనా? ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా? సుప్రీంకోర్టులోని ఏదైనా బెంచ్ ముందుగా ఒక కేసుకు గణనీయమైన రాజ్యాంగ వివరణ అవసరమా అని నిర్ణయించి దానిని ఆర్టికల్ 145(3) ప్రకారం ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించాలా? ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు జారీ చేయడం సబబేనా? ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా? అంటూ ప్రశ్నలు సంధించారు. కాగా, రాజ్యాంగం ప్రకారం కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు గల అధికారాల పరిమితిపై రాష్ట్రపతి ముర్ము సంధించిన ప్రశ్నలకు సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ముర్ము ప్రశ్నించినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు ప్రశ్నలు సంధించినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనికి సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. వర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు గల కారణాలనూ జత చేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టంచేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.

------

# కాళేశ్వరం ఆలయ పర్యాటక అభివృద్ధికి రూ.200 కోట్లు

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖతో పాటు పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సరస్వతీ పుష్కరాలకు విచ్చేస్తున్న భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగాన్ని అభినందించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం మొట్టమొదటిసారిగా టెంట్ సిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.త్వరలోనే గోదావరి, కృష్ణా పుష్కరాలు రానున్నాయని తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలకు దేశం నలుమూలల నుంచి భక్తులు కాళేశ్వరం పుణ్యక్షేత్రానికి తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గోదావరి, కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహించే అదృష్టం తనకు కలగనుందని అన్నారు. కాళేశ్వరం క్షేత్ర వైభవాన్ని మరింత ఇనుమడింపజేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.
కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు. గురువారం సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న సిఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. ఆ తర్వాత సరస్వతీదేవి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు.అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు-చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుం. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నకి పుష్కరాలు మొదల య్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోం. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాళ్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల పాటు- సరస్వతీ న పుష్కరాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు-పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు- చేశారు.

# యాపిల్‌కుట్రంప్ మోకాలడ్డు

**భారత్‌లో యాపిల్ విస్తరణ వద్దని టిమ్‌కుక్‌కుచెప్పా**

**అక్కడ ఐ ఫోన్లు తయారు చేయడంనాకు ఇష్టం లేదు**

**భారత్‌లో వ్యాపారంకష్టమని చెప్పా**

**దోహాలోఅమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలనవ్యాఖ్యలు**

**సున్నా సుంకాలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న**

**విదేశాంగశాఖ మంత్రి జైశంకర్**




న్యూఢిల్లీ**మే15ప్రజావినికిడి:**
భారతదేశంలో యాపిల్ ఉత్పత్తులను విస్తరించవద్దని ఆసంస్థ సిఈఓ టి మ్ కుక్ కు తాను చెప్పినట్లు అమెరికా ప్రె సిడెంట్ డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. దో హాలో ఒక బిజినెస్ కార్యక్రమంలో పా ల్గొ న్న ట్రంప్ యాపిల్ సిఈఓ టిమ్ కుక్ ను కలిసినప్పుడు ఆ సంస్థ భారతదేశం అం తటా తన ఉత్పత్తులను విస్తరించే ఆలోచన ఉన్నట్లు తెలిసిందని, అయితే భారతదేశంలో యాపిల్ విస్తరించాలని తాను కోరుకోవడం లేదని ఆయన కు చెప్పినట్లు ట్రం ప్ వివరించారు. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాలలో భారతదేశం ఒకటి అనీ, అందువల్ల భారతదేశంలో అమెరికన్ ఉత్పత్తులు అమ్మ డం చాలా కష్టమని ట్రంప్ అన్నారు. యాపిల్ సంస్థ చైనాలో ఎన్నో ప్లాంట్లను నిర్మించినా తాము సహించామని, భారతదేశంలో యాపిల్ ప్లాంట్లు నిర్మించడం తమ కు ఇష్టంలేదని, భారతదేశం తన అభివృద్ధిని తా నే చేసుకుంటుందని టిమ్ కుక్‌కు వివరించినట్లు ట్రంప్ వివరించారు. సి ఈఓ తో తన సంభాషణ తర్వాత అమెరికాలో యాపిల్ తన ఉత్పత్తిని పెంచనున్నట్లు ట్రంప్ చెప్పారు.తన చర్చల త ర్వాత భారతదేశంలో ఆపిల్ ప్రణాళికల్లో ఏమై నా మార్పు లు ఉంటాయా అన్న అంశాన్ని మా త్రం ట్రంప్ వివరించలేదు. భారత ఉక్కు, అల్యూమినియం ఎగుమతులపై అమెరికా సుంకాలను పెం చినందుకు ప్రతి స్పందనగా అమెరికాపై ప్ర తీకార సుంకాలను విధిస్తామని భారతదేశం హె చ్చరించిన కొద్దిరోజుల తర్వాత ట్రంప్ ఈ రకమై న వ్యా ఖ్యలు చేశారు.ఈ మధ్య కొన్ని ఉద్రిక్తతలు ఎదురైనప్పటికీ, భారత్ %-% అమెరికా మధ్య వాణి జ్య చర్చ లు ఇంకా కొనసాగుతున్నాయి. రెండు దేశా లు ఒప్పందాలను కుదుర్చుకునే దిశగా కృషి చేస్తున్నాయి.మరో విశేషం ఏమిటంటే.. దోహాలో అదే ప్రసంగంలో ట్రంప్ అమెరికా వస్తువులపై సుంకాలను తొలగించే ప్రతిపాదనను భారతదేశం అందించినట్లు ట్రంప్ ప్రకటించారు.ఆపిల్ కొన్ని ఏళ్లుగా భారతదేశంలో తమ తయారీ ప్రక్రియను క్రమం గా పెంచుతోంది. ఫాక్స్ కాన్ , విస్ట్రాన్ వంటి కాం టాక్ట్ తయారీదారుల ద్వారా కంపెనీ దేశంలో అ నేక ఐఫోన్ మోడళ్లను తయారు చేస్తోంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడం అనే భారత విధానాలకు అనుగుణంగా ఈ ప్రయత్నాలు చేస్తున్నది.

**సున్నా సుంకంపై నిర్ణయం తీసుకోలేదు**
అమెరికా ఉత్పత్తులపై జీరో టారిఫ్ ఆఫర్‌పై ఇం కా ఏమీ నిర్ణయం కాలేదని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేసారు.అమెరికాతో వాణి జ్య చర్చలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, ఆ చ ర్చలలో తుది నిర్ణయం జరగలేదని ఆయన అ న్నా రు. చర్చలలో చాలా చిక్కుముడులు ఉన్నాయ ని, ప్రతి అంశం పై నిర్ణయం జరిగేవరకూ ఏమీ చె ప్పలేమని, ఏదైనా వాణిజ్య ఒప్పందం పరస్పరం ప్ర యోజనకరంగా ఉండాలని, అప్పుడే ఉభయ దే శాలకు ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి అ న్నారు. వాణిజ్య ఒప్పందం విషయంలో భారతదే శం అదే కోరుతున్నట్లు మీడియాకు తెలిపారు. ట్రంప్ దోహాలో మాట్లాడుతూ భారతదేశం అమెరికాకు సున్నా సుంకాలతో వాణిజ్య ఒప్పందాన్ని అందించిందని ప్రకటించిన కొద్ది సేపటికే జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్దరించండి

**(మొదటి పేజీ తరువాయి)**
కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమయం కోరారు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు- తెలపగా.. ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. అనంతరం తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా
వేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు-, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ- సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.

# అతివల రామప్ప పర్యటనపైనా రాజకీయమా

## కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

## సబితమ్మకు ఇప్పుడు తెలంగాణ గుర్తుకు వచ్చిందా

## మండిపడ్డ మంత్రి సీతక్క

ములుగు,**మే15ప్రజావినికిడి:**
మిస్ వరల్డ్ కంటేస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారని బిఆర్ఎస్‌పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బిఆర్ఎస్‌కు పరిపాటిగా మారిందని అంటూ ఫైర్ అయ్యారు. ప్రతి చిన్న విషయానికి తెలంగాణ సెంటిమెంటును రుద్ది తెలంగాణ ప్రతిష్టను దిగజార్చవద్దని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ సందర్భంగా నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్స్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు- చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బిఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సె-టైర్లు వేశారు. ఇవంకా ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గుళ్లలోకి కాళ్ళు కడుక్కొని వెళ్ళడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళకు నీళ్ళు పోసింది. దానిని పట్టు-కొని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా..? దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా.. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? అంటూ నిప్పులు చెరిగారు. ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసని.. అబద్ధాలు కాకుండా వాస్తవాలు మాట్లాడితే బాగుంటు-ందని సూచించారు. అబద్దాలకు అంబాసిడర్ గా సబితమ్మ మారకూడదన్నారు. అధికారం పోయాక.. ప్రజలు, ఆత్మగౌరవం మీకు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు.



----------

# 8వేల కోట్ల ఫీజు బకాయిలు

## తక్షణమే చెల్లించి ఆదుకోండి

## సిఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ

హైదరాబాద్,**మే15ప్రజావినికిడి:** తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ.8వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు- కళాశాలలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడ్డాయి. కొన్ని కాలేజీలు ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. బండి సంజయ్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడటం ప్రారంభించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు- ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళ్లుతున్నాయని అన్నారు.



అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మాటలను విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుండే బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రభుత్వానికి హితవు పలుకుతూ, విద్యార్థుల భవిష్యత్తును, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టు-కుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 16 మే 2025

# ఎడ్ల సుధాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి..

## సీపీఎం మహేందర్..




**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** కోర్టులో లిటిగేషన్ పేరుతో బతుకమ్మ కుంట అభివృద్ధిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల సుధాకర్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ అంబర్ పేట్ జోన్ కన్వీనర్ మహేందర్ డిమాండ్ చేశారు. సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలోమహేందర్ మాట్లాడుతూ,అంబర్ పేట మండల పరిధిలో ఉన్న బతుకమ్మ కుంట స్థలం ఐదు ఎకరాల 10 గుంటల ప్రస్తుత భూమిలో చేపడుతున్న అభివృద్ధి పనుల కొరకు అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న సిపిఎం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు కృషి వల్ల హైడ్రా ఈ మధ్యకాలంలో అభివృద్ధిని చేపడుతుంది.ఈ అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్న ఎడ్ల సుధాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి. సుప్రీంకోర్టు గతంలోనే చెప్పింది. కనుమరుగవుతున్న కుంటలు చెరువులని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని. కొందరు వ్యక్తులు హైకోర్టులో జహంగీర్ మరి కొందరు వ్యక్తులు కేసు వేయగా రాష్ట్ర హైకోర్టు విచారించి డబల్ బెంచ్ జస్టిస్ ఉజ్జాల్ భూయాన్, జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి కూడిన దర్మాసనం బతుకమ్మ కుంటలోని సర్వే నంబర్ 563/1,%ం% 71 రాష్ట్ర ప్రభుత్వానిదే అని తీర్పు ఇచ్చింది. సుధాకర్ రెడ్డి హైకోర్టు సివిల్ కోర్టు వేసిన అనేక పిటిషన్లు కొట్టి వేసింది. ఈ భూమికి సుధాకర్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పింది. అయినప్పటికీ సుధాకర్ రెడ్డి కోర్టు సమయాన్ని వృధా చేస్తున్నందుకు అతనిపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2003 నుండి 25 వరకు బతుకమ్మ కుంట చెరువుని మట్టితో పూడ్చినందుకు అతనిపై అనేక కేసులు అంబర్పేట్ పోలీస్ స్టేషన్లో ఉన్నాయి. ఆ కేసులు పునః విచారించాలి. బతుకమ్మ కుంట అభివృద్ధిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్ నాయకుడు సుధాకర్ రెడ్డిపై కేటీఆర్ గాని హరీష్ రావు గాని వెంటనే స్పందించాలి. బతుకమ్మ కుంట చెరువులో వేసిన మట్టిని రీసైకిలింగ్ చేస్తున్న హైడ్రాకు అయ్యే ఖర్చును మొత్తం కూడా సుధాకర్ రెడ్డి నుండి వసూలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కమిటీ సభ్యులు జి.రాములు, బి.సుబ్బారావు పాల్గొన్నారు.

# 2025 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి.. సిఐటియు

### ఆల్ ట్రేడ్ యూనియన్ అంబేద్కర్ ఎస్సీ కాలనీ లో యూనియన్ సమావేశం...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):20 మే 2025 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశం బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా అంబేద్కర్ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్లో జరిగింది.ఈ సమావేశంలో నాయకులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్ గౌడ్ విజయ్ చంద్ర ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి. శ్రీనివాస్ సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ స్థానిక సిఐటియు ఇండస్ట్రియల్ సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు పాల్గొని ప్రసంగించారు .

## రేవంత్ రెడ్డి సర్కారు తీరు అభ్యంతరకరం:ఎంపి డికె అరుణ



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం గాయపరిచిందని, సిఎం రేవంత్ రెడ్డి సర్కారు తీరు అభ్యంతరకరంగా ఉందని మహబూబ్‌నగర్ బిజెపి ఎంపి డికె అరుణ తెలిపారు. ములుగు జిల్లా రామప్ప దేవాలయంలో మిస్ వరల్ పోటీ భాగస్వాముల పర్యటన సందర్భంగా జరిగిన ఘటనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విదేశీ సుందరీమణుల కాళ్లకు నీళ్లు పోసి తుడిపించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళలపై మోపడం అత్యంత బాధాకరం, అవమానకరం అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలతో కాళ్లు కడిగించడమంటే ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. విదేశీ యువతుల పాదాల వద్ద తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం తాకట్టు పెట్టడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సంఘటనపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

## దూదిమెట్ల సోమేష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు...

### శంభీపూర్ రాజు



**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):** పుట్టిన రోజు సందర్భంగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్,తన పుట్టిన రోజు సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ మిఠాయి బందర్ షాప్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రావుల శేషగిరి..



**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి125 డివిజన్ గాజులరామారం సర్కిల్లో శ్రీ గణేష్ మిఠాయి బందర్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి.ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్ డివిజన్ అధ్యక్షులు సాయి నేత గతదితర నాయకులు పాల్గొన్నారు.

# సిఎస్కెలో "మాస్టర్ ప్లాన్"..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే"వీర్లపల్లి శంకర్"**

**సుమారు 40 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాప న**

**సీఎస్కే లో ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టలేదు**

**సీఎస్కే అభివృద్ధిపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది..**

**అధికారులు "పనుల దాటవేత"ను పాటించారు**

**సీఎస్కేలో డివైడర్లను ప్రజల అబిష్టం మేరకు తొలగిస్తాం**

**షాద్ నగర్, కొత్తూరు మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**



**ప్రజా వినికిడి, (షాద్ నగర్):**గత ప్రభుత్వం షాద్ నగర్ పట్టణంలోని సీఎస్కే గ్రీన్ విల్లాస్ ప్రాంతంలో పనుల ఎగవేతకు పాల్పడిందని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చర్యలు చేపట్టకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరించిందని దాని ఫలితంగా స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే"వీర్లపల్లి శంకర్" స్పష్టం చేశారు. గురువారం సీఎస్కే గ్రీన్ విల్లాస్ లో స్థానికులతో కలిసి దాదాపు 40 లక్షల రూపాయల విలువైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీలో రెండు చోట్ల శంకుస్థాపన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా కాలనీలో దిక్సూచి బోర్డులకు సంబంధించి పనులను కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. షాద్ నగర్ పట్టణంలోని అతిపెద్ద వార్డ్ పదవ వార్డెన్ గుర్తు చేశారు. ఇందులో సీఎస్కే అతి పెద్ద కాలనీ అని ఇందులో ఎంతో మంది ప్రముఖులు నివసిస్తున్నారని గుర్తు చేశారు.స్థానికులు అబ్దుల్ రబ్బామి చెప్పిన విధంగా ఈ కాలనీపై గత పాలకులు అధికారులు నిర్లక్ష్యం చేశారన్న విషయం తన దృష్టికి తెచ్చారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టలేదని ఒక మాస్టర్ ప్లాన్ అంటూ ఏమీ లేదని దీనివల్ల ఇక్కడ నివసిస్తున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి మాజీ కౌన్సిలర్ శ్రావణి తీసుకువచ్చారని పలు సందర్భాల్లో అభివృద్ధిపై తనతో వాదించడం జరిగిందని వాస్తవాలు తెలుసుకొని ఇక్కడ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొదటి ఫేస్ లో దాదాపు రెండున్నర కోట్లకు పైగా పనులు ప్రగతిలో ఉన్నాయని రెండో ఫేస్ లో కూడా మరికొంత నిధులు సమకూర్చుతామని భరోసా ఇచ్చారు. కాలనీలో ఒక పద్ధతి లేకుండా డివైడర్లు ఏర్పాటు చేశారని వాటితో అనేక ఇబ్బందులు స్థానికులు ఎదుర్కొంటున్నారని వారి అభ్యర్థన మేరకు త్వరలోనే వాటిని తొలగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. టిడిఎస్ నిధులు రెండు మున్సిపాలిటీలకు దాదాపు 25 కోట్ల వరకు సమకూర్చామని ఇంకా మరిన్ని నిధులు వస్తాయని నియోజకవర్గంలోని కొత్తూరు, షాద్ నగర్ మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాలనీలో రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా అభివృద్ధి పనులకు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అమృత్ టు లో మిషన్ భగీరథ పనులు కూడా చేపట్టబోతున్నట్టు ఎమ్మెల్యే ప్రకటించారు. కాలనీ అభివృద్ధికి పాటుపడుతున్న మాజీ కౌన్సిలర్ శ్రావణి, జమ్రుద్ ఖాన్ తదితరులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునీత,10వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రావణి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నేతలు జ్మమద్ ఖాన్,అగ్గనూర్ బస్వ%శ%, చెంది తిరుపతి రెడ్డి రఘు నాయక్, ఇబ్రహీం,శ్రీకాంత్ రెడ్డి, నాగమణి,రమాదేవి, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,అబ్దుల్ రబ్బామి,ప్రధాన కార్యదర్శి సోమ శేఖర్, సాదత్,జామి శ్రీనివాస్ రెడ్డి శివరాం రెడ్డి, శివాన%శ%ద్,డాక్టర్ చందూలాల్ రాథోడ్, బాలు,ఉస్మాన్, రంజిత్,బబ్బన్ సింగ్, ఉపేందర్ రాయ్,ఎంకే సింగ్,సుధాకర్ రెడ్డి, రజాక్,రవితేజ, మాధవులు, లింగారెడ్డిగూడెం అశోక్,చంద్ర శేఖర్, గంగమోని సత్తయ్య, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నరేందర్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** అంబర్ పేట్ డివిజన్ నరేందర్ నగర్ లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి పర్యటించి స్థానికంగా డ్రైనేజీ సమస్య ఉండడంతో సంబంధిత సిబ్బందిని పిలిపించి డిసిల్టింగ్ పనులను చేయించి, మ్యాన్ హోల్స్ పాడైపోయినటువంటి స్థానంలో నూతన మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.స్థానిక ప్రజలకు మంచినీటి సమస్య ఏమైనా ఉందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ ప్రదీప్ కుమార్,సిబ్బంది రాజేష్, స్థానిక ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు చంద్రయ్య,చిన్న, నరేంద్ర చారి,భాస్కర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి



**ప్రజావినికిడి,(కేశంపేట):**ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందుతూ విధి నిర్వహణలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పశుసంవర్ధక శాఖలో ఖాళీలను భర్తీ ప్రక్రియ నిర్వహించిందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో మండలంలోని ఏ ఎక్లాస్ ఖాన్ పేట, కొండారెడ్డి పల్లి, పాపిరెడ్డి గూడ గ్రామాల్లో ఉన్న పశు వైద్య ఉప కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది నియమించిందని ఆయన అన్నారు. పాపిరెడ్డి గూడ గ్రామంలో ఉన్న పశు వైద్య ఉప కేంద్రంలో గురువారం లైవ్ స్టాక్ అసిస్టెంట్ గా స్వప్న విధుల్లో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర తాండ్ర శ్రావణ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.విధి నిర్వహణలో అవినీతికి ఆస్కారం లేకుండా ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలలో పాడి రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం,రైతుల కోసం కృషి చేస్తున్నారని అన్నారు.అందులో భాగంగానే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పశు వైద్య సిబ్బందిని కేటాయించేందుకు కృషి చేశారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో శివయ్య,అబ్బి సుందరయ్య, యాదయ్య,కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు రాణి,రవీందర్, ఆంజనేయులు,సత్యం గౌడ్,రామస్వామి, రామచందర్,బిక్షపతి, కృష్ణయ్య,శ్రీను, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ - 454 లో కబ్జాలు కూల్చివేత..

### కబ్జాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..

### ఆర్ఐ రవికుమార్..







**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** నియోజక వర్గం దుండిగల్ మండల్ డి. పోచంపల్లి సర్వేనెంబర్ 454 పల్లవి ఆశ్రమం సమీపంలో కబ్జాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో కబ్జాలపై రెవెన్యూ అధికారు స్పందించారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్,వీఆర్ఏ శ్రీను,రాజు,దేశమంత్ పరిశీలనకు వెళ్లారు. ఈ క్రమంలో కబ్జా చేసి అక్రమంగా వెలిసిన నిర్మాణానికి సంబంధించిన ఎలాంటి పత్రాలు లేనట్టుగా గుర్తించారు. ప్రభుత్వ స్థలాలు చాలా వరకు కబ్జాకు గురయ్యాయని.. సర్వేనెంబర్ -454 లో మూడు బేస్మెంట్ నిర్మాణాలు జరిగాయనిసమాచారం అందడంతో వెంటనే స్పందించి ఆ ప్రదేశానికి జెసిపి సహాయంతో మూడు బేస్మెంట్ లను నేల మట్టం చేశారు. మరోసారి కబ్జా చేసి నిర్మాణం చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం..



**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి.ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 22,00,000 రూ మంజూరు చేయించి రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి,127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ,డివిజన్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షఫీ, సమీర్ ఖాన్,ఐ మధ్,ఎం.డి అజీమ్,ఎం.డీ ఇమ్రన్,ఆసిఫ్ ఖాన్, శారీఫ్,జఫ్ఫార్, మహేందర్,ఎం.డి ఆసిఫ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అవినీతిలో రాజు

## అక్రమాలు చేయడంలో మహా రాజు



- ➤రెసిడెన్షియల్ అనుమతులు కమర్షియల్ నిర్మాణాలు..
- ➤మల్కాజిగిరి సర్కిల్ ని అవినీతి సర్కిల్ గా మారుస్తున్న డిసి..
- ➤సర్కిల్ పరిధిలో వెల్లువెత్తుతున్న అక్రమ కట్టడాలు..
- ➤అసలు పట్టించుకొని టౌన్ ప్లానింగ్



**ప్రజావినికిడి,(మల్కాజిగిరి):** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. నివాస అవసరాల కోసం అనుమతులు పొంది, వాణిజ్య భవనాలను అంతస్తుల కొద్దీ నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ ఏసీపి బాల శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ రాజు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన రహదారులకు పక్కనే భారీ వాణిజ్య సముదాయాలు నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్కిల్ పరిధిలోని మౌలాలీ,గౌతంనగర్, వినాయక్ నగర్, నేరేడ్మెట్,ఈస్టుఆనంద్ బాగ్,మల్కాజిగిరి డివిజన్ లపరిధిలోని

పలు కాలనీల్లో నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా, అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని, వారి కనుసన్నల్లోనే ఈ అక్రమ దందా నడుస్తోందని బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల ఫిర్యాదులు అందినప్పటికీ, నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతూ,అక్రమ నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సెట్‌బ్యాక్‌లు వదలకుండా, అనుమతించిన అంతస్తుల కంటే అధికారులకు లంచాలు ఇచ్చి అదనంగా నిర్మించడం, పార్కింగ్ స్థలాలను దుకాణాలుగా మార్చేయడం వంటి ఉల్లంఘనలు సర్వసాధారణంగా మారాయి. ఈ అక్రమ నిర్మాణాల వల్ల కాలనీల్లో మౌలిక సదుపాయాలపై తీవ్ర ఒత్తిడి పడుతోందని, డ్రైనేజీ వ్యవస్థలు పొంగిపొర్లుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.



### పట్టించుకునే నాథుడే కరువు..

జిహెచ్ఎంసి లో అవినీతి అక్రమాలను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. సాక్షాత్ జిహెచ్ఎంసి కమిషనర్ కు ఫిర్యాద చేసిన స్పందించే దిక్కు లేకపోవడంతో ఇక ఎవరికి చెప్పుకోవాలో

అర్థం కాని పరిస్థితిలో ప్రజలు సతమతమవుతున్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వారాలకు వారాలు తిరిగి ఫిర్యాదులు చేసిన ఒక్క ఫిర్యాదును కూడా తీర్చకుండా అధికారులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో, అక్రమార్కులకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి, మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి డిప్యూటీ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నివాస గృహాలకు అనుమతులు పొంది యథేచ్ఛగా వాణిజ్య సముదాయాలు నిర్మిస్తున్నా, అదనపు అంతస్తులు వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అసలు పట్టించుకోవడం లేదని అధికారులు డ్యూటీ చేస్తున్నారా

నిద్రపోతున్నారా

అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలు కాలనీల్లో, ప్రధాన రహదారులకు పక్కనే ఈ అక్రమాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

జిహెచ్ఎంసిలో టౌన్ ప్లానింగ్ విభాగము నందు అధికారులు లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్నారు అనేది బహిరంగ రహస్యంగా మారింది అయినా చర్యలు తీసుకోవలసిన ప్రభుత్వం కళ్లులేని కబోదిలా వ్యవహరించడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మల్కాజ్‌గిరి, మౌలాలీ, గౌతంనగర్, ఈస్ట్ ఆనంద్‌బాగ్, వినాయక్ నగర్, నేరేడ్‌మెట్ డివిజన్ల పరిధిలోని అనేక ప్రాంతాల్లో నిబంధనలు గాలికొదిలేసి నిర్మాణాలు చేపడుతున్నారు. ముఖ్యంగా నేరేడ్‌మెట్ నుండి మల్కాజ్‌గిరి వెళ్లే ప్రధాన రహదారి, యాప్రాల్ ప్రధాన రహదారి వెంబడి రెసిడెన్షియల్ పర్మిట్లతో భారీ వాణిజ్య భవనాలు, అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. సెల్లార్లు, షెట్టర్లు, పెంట్ హౌస్‌ల నిర్మాణాలు కూడా విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాల వెనుక డిప్యూటీ కమిషనర్ రాజు, టౌన్ ప్లానింగ్ ఏసీపి బాల శ్రీనివాస్ సెక్షన్ ఆఫీసర్, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయని, వారికి అందాల్సిన 'ముడుపులు' అందుతుండటంతోనే చర్యలు తీసుకోవడం లేదని బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు చేసినా నామమాత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని, కొన్ని సందర్భాల్లో కూల్చివేతలు చేపట్టినా అవి మొక్కుబడిగా ఉంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వ ఆదాయానికి గండి, ప్రజలకు ఇబ్బందులు

నివాస అనుమతులతో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోంది. అంతేకాకుండా,అక్రమ నిర్మాణాల వల్ల పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని, మౌలిక వసతులపై తీవ్ర ఒత్తిడి పడుతోందని కాలనీవాసులు చెబుతున్నారు.

ఇప్పటికైన జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్ స్పందించి మల్కాజ్‌గిరి సర్కిల్‌లో వెలుస్తున్న అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమనిర్మాణలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో డిప్యూటీ కమిషనర్ రాజు పుణ్యమా అని మల్కాజిగిరి సర్కిల్ మొత్తం అక్రమ కట్టడాలమయంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి -ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మన్సురాబాద్ డివిజన్ చిత్ర సీమ కాలనీలో గురువారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి 12వ వార్షికోత్సవాలు,శాంతి కళ్యాణ మహోత్సవాల్లో వేరువేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీలో వార్షికోత్సవాలు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకొని మానసికంగా ప్రశాంతంగా ఉండాలని,స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం దేవాలయ కమిటీ వారు మాట్లాడుతూ,మూడు రోజుల పాటు జరిగిన కళ్యాణ మహోత్సవాలు గురువారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంతో ప్రశాంతంగా



ముగిసాయని తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం అన్నదాత రాగూరి ధనుంజయరెడ్డి శ్రీలత ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మందికి పైగా భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ బారాస అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,ఈశ్వరమ్మ యాదవ్,వేములయ్య గౌడ్,శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ



స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పి. వెంకటేశ్వర్లు,జనరల్ సెక్రెటరీ టి. నాగేశ్వరరావు చిత్ర సీమ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. మోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ డి. వెంకటరమణ,వైస్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాం భూపాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, అశోక్ కుమార్, జె.జె. రెడ్డి, శ్రీనివాస్,వి. వెంకట్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,లక్ష్మారెడ్డి,సంతోష్ కుమార్,చంద్రశేఖర్, పి.ఎం.ఎస్.కుమార్, అంకయ్య కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు షాక్

హైదరాబాద్ **మే15ప్రజావినికిడి:**

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. చార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కనిష్ఠ ధర రూ.10 నుండి రూ.12కు పెంచింది. అంతేకాకుండా గరిష్ఠ ధర రూ.60 నుండి రూ.75కు పెంచింది. రెండు కిలోమీటర్ల నుండి నాలుగు కిలోమీటర్ల వరకు రూ. 18, నాలుగు కిలోమీటర్ల నుంచి 6 కిలోమీటర్ల వరకు 30 రూపాయలు, 6 కిలోమీటర్ల నుంచి తొమ్మిది కిలోమీటర్ల వరకు 40 రూపాయలు, 9 కిలోమీటర్ల నుంచి 12 కిలోమీటర్ల వరకు 50 రూపాయలు, 12 కిలోమీటర్ల నుంచి 15 కిలోమీటర్ల వరకు 55 రూపాయలు, 18 కిలోమీటర్ల నుంచి 21 కిలోమీటర్ల వరకు 66 రూపాయలు, 21 కిలోమీటర్ల నుంచి 24 కిలోమీటర్ల వరకు 70 రూపాయలు, 24 కిలోమీటర్ల నుంచి ఆపై కిలోమీటర్లకు 75 రూపాయలు గా ఎల్ అండ్ టి చార్జీలను సవరించింది. పెంచిన ఛార్జీలు ఈ నెల 17 నుంచి అమలులోకి వస్తాయని సంస్థ ప్రకటించింది. మెట్రో చార్జీల పెంపుపై గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం విదితమే. ప్రతిరోజూ వేల మంది మెట్రోలో ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా ఆఫీసులకు వెళ్లే చాలా మంది బైకులు, బస్సుల్లో ప్రయాణించకుండా మెట్రోలోనే ప్రయాణిస్తున్నారు. దీంతో మెట్రోలో రద్దీ కూడా పెరిగింది. ఈ క్రమంలో ఇటీవల మెట్రో సమయాన్ని కూడా పెంచుతూ ఎల్అండ్టీ నిర్ణయం తీసుకుంది. అయితే మొదటి నుండి మెట్రో నష్టాల్లో ఉందని చెబుతున్న సంస్థ చార్జీలను పెంచి ప్రయాణికులకు షాక్ ఇచ్చింది.

# మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

**బూర్గుల గ్రామంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీ.**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఫరూక్ నగర్ మండల జాతీయ బీసీ సేన మహిళ అధ్యక్షురాలు జక్కల జలజ ఆధ్వర్యంలో ఫరక్ నగర్ మండల మహిళా ఉపాధ్యక్షురాలుగా స్రవంతి రాజ్ ఎన్నుకోనీ నియామక పత్రాన్ని అందజేయడం జరిగినది. జలజ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మహిళా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము కాబట్టి మన బూర్గుల గ్రామానికి వచ్చిన ఇంతమందిమహిళలకు ధన్యవాదాలు తెలియజేస్తూ జాతీయ బిసి సేన బీసీలందరూ ఏకం కావడానికి ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా ప్రతి ఒక్కరికి అవగాహన ఏర్పాటు చేసి వెనుకబాటు లేకుండా ప్రతి ఒక్కరూ ముందుకు సాగి బీసీలందరూ ఏకతాటిగా రావాలని పిలుపునిస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాజిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ జిల్లా నాయకులు సదర్ శ్రీను జిల్లా యువజన అధ్యక్షులు శివ ముదిరాజ్ అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూష%శీ% నరేష్ అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి పలమనేరు మండల అధ్యక్షులు జలజ చౌదర్ గూడా మండల అధ్యక్షులు జయ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి అనంత చారి మరియు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. కమిటీ అధ్యక్షులుగా మాధవి ఉపాధ్యక్షులుగా మంగలి పార్వతమ్మ ప్రధాన కార్యదర్శిగా చాకలి జంగమ్మ కార్యదర్శిగా పోతురాజు నరసమ్మ సహాయ కార్యదర్శిగా భాగమోని అనిత కోశాధికారిగా సత్యమ్మ సహాయ కోశాధికారిగా స్వరూప గౌరవ అధ్యక్షురాలుగా రాములమ్మ కార్యదర్శి వడ్ల స్వరూప ఎన్నిక చేయడం జరిగినది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఎమ్మెల్యే .. రైతులను పట్టించుకోండి..

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాటలు ఉత్తవే.. - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య...**

**షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యాన్ని పరిశీలించిన బిజెపి బృందం**

**ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి డిమాండ్ - మార్కెట్ యార్డులో రైతులను పరామర్శించిన బిజెపి బృందం..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను మార్కెట్ యార్డులో కొనే దిక్కు లేదని ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలతో వర్షానికి ధాన్యం తడిసి రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,షాద్ నగర్ సీనియర్ నాయకులు అందే బాబయ్య ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గ వ్యాప్తంగా వరి రైతులు తీసుకువచ్చిన ధాన్యం వర్షానికి మార్కెట్లో తడిసి ముద్దయిందని ఆందోళన వ్యక్తం చేశారు.వ్యవహారంలో బిజెపి బృందం నాయకులు వంశీకృష్ణ ప్యాట అశోక్, మల్చులం మురళి, భూషణ్, మఠం రిషికేష్ కురుమయ్య ప్రశాంత్ ముదిరాజ్ పిట్టల సురేష్ మల్చారం రమేష్ జంబుల నరసింహ శివశంకర్ కృష్ణయ్య తదితర బృందం మార్కెట్ యార్డులో రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ ఆరుగాలం పండించిన పంటలకు మార్కెట్లో కొనుగోలు చేసే శక్తి లేక రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవచూపి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వెంటనే తడిసిన ధాన్యంతో పాటు పొడి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడిన రైతులు కనీసం పెట్టుబడి కూడా వెల్లదీసే పరిస్థితి లేదని మరోవైపు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు ఉత్త ప్రకటనలు చేస్తున్నారని వాస్తవ పరిస్థితిలో వారి ప్రకటనలకు భిన్నంగా ఉందని బాబాయి ఆరోపించారు.కేంద్రం క్వింటాల్ వరికి 2300 రూపాయల మద్దతు ధర కేటాయించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రైతులను పట్టించుకోకపోతే తీవ్ర నష్టాలు జరుగుతాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే చొరవ చూపి ధాన్యాన్ని కొనే విధంగా చర్యలు తీసుకోవాలని బాబయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా యువ నాయకుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం అనేక రకాల వాస్తవ విరుద్ధ ప్రకటనలు చేసి కాలయాపన చేస్తుందని రైతుల నడ్డి విరుస్తుందని వంశీకృష్ణ ఆరోపించారు.

# కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ముష్కరుల హతం



**శ్రీనగర్,మే15ప్రజావినికిడి:** జమ్మూకశ్మీర్ అవంతిపొరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. నాదర్, ట్రాల్ ప్రాంతాల్లో భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగింది. అటవీప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో భద్రతాబలగాలు రంగంలోకి దిగాయి. ఈ నేపథ్యంలోగురువారం ఉదయం భద్రతాబలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్‌కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు హతం చేశాయి. కాగా జమ్మూకశ్మీర్‌లో గడిచిన 48 గంటల్లో ఇది రెండో ఎన్‌కౌంటర్. జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న అనుమానంతో భద్రతాబలగాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. అటవీప్రాంతాల్లో అణువణువు జల్లెడపడుతున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. పహల్గాం నిందితులు, ఉగ్రవాదులను భద్రతాబలగాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఆ వేటలో భాగంగానే ఎన్‌కౌంటర్లు జరుగు తున్నాయి. కొన్ని కొత్త ప్రదేశాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. పాకిస్థాన్ నుంచి వచ్చిన చొరబాటు- ఉగ్రవాదులను మట్టుబెడుతున్నాయి. గురువారం ఉదయం టెర్రరిస్టుల కోసం గాలించగా నాదర్ , ట్రాల్ ప్రాంతాల్లో తారసపడ్డారు. భద్రతా బలగాలను చూసిన వెంటనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. వెంటనే భద్రతాబలగాలు కూడా ప్రతిగా కాల్పులు జరుపుతున్నాయి. అయితే ఈ కాల్పుల్లో ఓ ఉగ్రవాది మరణించినట్లు- సమాచారం. మరో ముగ్గురు నలుగురు ఉగ్రవాదులు ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయి. అవంతిపొరాలో ఎదురుకాల్పులపై కేంద్ర హోంశాఖ, రక్షణ శాఖ ఆరా తీసింది. రెండు రోజుల క్రితం కూడా షోపియాన్ ప్రాంతంలో జిన్‌పాథర్ కెల్లర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆపరేషన్ కెల్లార్ పేరుతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాదులు హతమవడంతో పాటు- భారీగా ఆయుధాలను స్వాధీనం చేస్తున్నారు. అంతేకాకుండా మందుగుండు సామాగ్రిని కూడా భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తానికి పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను పట్టు-కోవాలనే సంకల్పంతో భద్రతాబలగాలు ముందుకు సాగుతున్నాయి.

# జులై 15 కల్లా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేయాలి

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**సత్తుపల్లి/మే15ప్రజావినికిడి:** జులై 15 కల్లా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి, అధికారులతో కలిసి వేంసూరు నుండి ధాంసలాపురం వరకు ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే గుండా ప్రయాణిస్తూ, క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే జిల్లాలో 3 ప్యాకేజులుగా విభజించి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. పనులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, సమస్యలు గురించి తెలుసుకోవడానికి పర్యటిస్తున్నట్లు తెలిపారు. జులై 15 కల్లా పూర్తిస్థాయిలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. ప్యాజేజి-1 క్రింద తల్లంపాడు నుండి సోమవరం వరకు 30 కి.మీ. మేర రోడ్డు నిర్మాణం రూ. 772.11 కోట్ల అంచనాలతో చేపట్టగా, 75 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఇట్టి ప్యాకేజీలో 32 స్ట్రక్చర్లు ఉండగా, 29 పూర్తయ్యాయని తెలిపారు. ధాంసలాపురం వద్ద ఎన్ఎస్పి కాల్వలో పిల్లర్ల విషయమై అలైన్మెంట్ లో కాస్త ఆలస్యం అవగా, ప్రస్తుతం పనులు వడివడిగా సాగుతున్నాయన్నారు. ప్యాకేజి-2 క్రింద సోమవరం నుండి చింతగూడెం వరకు 27 కి.మీ. మేర రూ. 637.11 కోట్ల అంచనాలతో పనులు చేపట్టినట్లు, ఇప్పటివరకు 81 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. ఇట్టి ప్యాకేజీలో 39 స్ట్రక్చర్లకు గాను 35 నిర్మాణాలు పూర్తయినట్లు ఆయన అన్నారు. ప్యాకేజి-3 క్రింద చింతగూడెం నుండి రేచర్ల వరకు 38 కి.మీ. మేర రూ. 804.69 కోట్ల వ్యయ అంచనాలతో పనులు చేపట్టగా, ఇప్పటి వరకు 85 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఈ ప్యాకేజి కి సంబంధించి 55 స్ట్రక్చర్లు ఉండగా, 51 నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు. పనుల పురోగతికి ఎటువంటి సమస్యలు లేవని, అన్ని ప్యాకేజీలలో పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో సర్వీస్ రోడ్ విషయమై ప్రతిపాదనలు సమర్పించి, మంజూరు చేయిస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాంత మంత వ్యవసాయ ప్రాంతం కావున, సర్వీస్ రోడ్ చాలా అవసరమని మంత్రి అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే లో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 3 ఎక్జిట్లు ఉన్నాయని, దేశంలోని ఏ రాష్ట్రంలోని నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే లో 3 ఎక్జిట్లు లేవని మంత్రి అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే, ప్రయాణ సమయం ఎంతో ఆదా అవుతుందని, రవాణా వ్యవస్థ మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నేషనల్ హైవే పిడి దివ్య, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముందు వెళ్లి క్షమాపణలు చెప్పండి

**కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు -మధ్యప్రదేశ్ మంత్రికి సుప్రీం ఆదేశాలు**



**న్యూఢిల్లీ,మే15ప్రజావినికిడి:**
సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ముందుగా క్షమాపణలు చెప్పాలని మధ్యప్రదేశ్ మంత్రిని సుప్రీం ఆదేశించింది.ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పండి. ఇలాంటి అంశాల్లో కాస్త సున్నితంగా వ్యవహరించండని ఆగ్రహం వ్యక్తంచేసింది.పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. హైకోర్టు ఆదేశాల మేరకు ఆయనపై కేసు కూడా నమోదైంది. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. హైకోర్టు ఆదేశాలపై ఆయన అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంత్రి పిటిషన్‌ను శుక్రవారం విచారించేందుకు కోర్టు అంగీకరించింది. అంతేగాకుండా ఆయన తీరును తప్పుపట్టింది. ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలను వెల్లడించిన కర్నల్ ఖురేషీని ఉద్దేశిస్తూ ఆమెను 'ఉగ్రవాదుల సోదరి' అని విజయ్ షా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఇదికాస్త తీవ్ర దుమారం రేగడంతో మంత్రి వ్యాఖ్యలను హైకోర్టు బుధవారం సుమోటోగా తీసుకుంది. శత్రుత్వం, విద్వేషాన్ని ప్రోత్సహించినందుకు ఆయనపై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని జస్టిస్ అతుల్ శ్రీధరణ్, జస్టిస్ అనురాధా శుక్లాలతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తమకు నివేదించాలని రాష్ట్ర డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ... దేశంలో ఇంకా సమగ్రత, క్రమశిక్షణ, త్యాగం, నిస్వార్థం, గౌరవం, అజేయమైన ధైర్యం నిండి ఉన్న సంస్థ ఒక్క సైన్యం మాత్రమేనని పేర్కొన్నారు. అటు జాతీయ మహిళా కమిషన్ కూడా మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మహిళలపై ఇటు-వంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొంది. మంత్రి చేసిన వ్యాఖ్యలపై భాజపా సీనియర్ నాయకుడు ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. విజయ్ షాను 'మూర్ఖుడు' అని ఆయన సంబోధించారు. మరోవైపు విజయ్ షాపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.

# అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

**ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం -బీహార్పర్యటనలో రాహుల్ విమర్శలు**




**పాట్నా,మే15ప్రజావినికిడి:**
దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ- విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు- కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ- ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ- గేటు- బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.

# భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేలా కర్ణాటక తరహాలో రాష్ట్రంలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల విధానం..

**17వ తేదీ వరకు సర్వేయర్ల నియామక దరఖాస్తుల స్వీకరణ.. రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా భూ లావాదేవీలను సమర్ధవంతంగా పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి కర్ణాటక రాష్ట్రంలో విజయవంతమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు .ఇందులో భాగంగా ఐదు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోబోతున్నామని తెలిపారు. ఇందుకోసం ఈ నెల 17వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి తెలంగాణ సర్వే శిక్షణా అకాడమీలో శిక్షణ ఇస్తామని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అమలు అవుతున్న లైసెన్స్‌డ్ సర్వే విధానంపై ఇటీవల సర్వే విభాగానికి సంబంధించిన ఇద్దరు ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక ఇవ్వడం జరిగిందని,ఆ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.కర్ణాటక రాష్ట్రప్రభుత్వం లైసెన్స్‌డ్ సర్వేయర్ పథకం 1999 లో కర్ణాటక ల్యాండ్ రెవెన్యూ చట్టంలో చేసిన సవరణలతో ప్రారంభమై, 2005-06 నుంచి అమలులోకి వచ్చిందని ఈపథకం ద్వారా భూముల రిజిస్ట్రేషన్‌కు ముందు మ్యూటేషన్ స్కెచ్ (%ూమీ%) తయారుచేయబడుతుందని,ప్రీ-రిజిస్ట్రేషన్ స్కెచ్‌తో కొనుగోలు చేయబోయే భూమి గురించి విస్తీర్ణం మరియు టైటిల్ వంటి స్పష్టమైన భూసరిహద్దు



వివరాలు ఉంటాయని అధికారులు గురువారం నాడు మంత్రి కి వివరించారు.ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలో 6000 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ,4000 మందిప్రభుత్వ సర్వేయర్లు సేవలందిస్తున్నారని ఒక్కో లైసెన్స్‌డ్ సర్వేయర్ కు నెలకు సగటున 23 దరఖాస్తులు వస్తాయని దీని ద్వారా అతనికి నెలకు 25 వేల నుండి 30 వేల ఆదాయం వస్తుందని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లు నిర్వహించి,రిజిస్ట్రేషన్ కు ముందు స్కెచ్ తయారుచేసి పోర్టల్లో అప్ లోడ్ చేస్తారు. వీరిపనులను ప్రభుత్వసర్వేయర్లు పరిశీలించి,సంబంధిత అధికారి (%ూణ, ాడూ=%) ఆమోదిస్తారు.ఈ పథకంద్వారా భూలావాదేవీలు మరింత సమర్థవంతంగా, శాస్త్రీయంగా సాగుతున్నాయని అధికారులు వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని,ఈ భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ విధానం అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఆయా మండలాల్లో భూలావాదేవీలు,భూ విస్తీర్ణాన్ని బట్టి సర్వేయర్లను నియమించాలని అధికారులకు సూచించారు. కర్ణాటక రాష్ట్రంలో దాదాపు 20 ఏళ్ల క్రితం నియమితులైన సర్వేయర్లు కొనసాగుతునేఉన్నారని ఇక్కడ కూడా అదే విధానాన్ని అవలంభించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

# ఆనంద్ దేవరకొండ కొత్త సినిమాకు క్లాప్ కొట్టిన రష్మిక



యువతలో మంచి ఆదరణ పొందిన 'బేబీ' చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంట మరోసారి వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో ఓ సరికొత్త ప్రేమకథా చిత్రం రూపుదిద్దుకోనుంది. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. 'నేషనల్ క్రష్' రష్మిక మందన్న ముఖ్య అతిథిగా విచ్చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ తొలి క్లాప్ కొట్టారు. నటుడు శివాజీ కెమెరా స్విచాన్ చేయగా, దర్శకులు వెంకీ అట్లూరి, కళ్యాణ్ శంకర్ చిత్ర బృందానికి స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. ఆదిత్య హాసన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. యువతను ఆకట్టుకునేలా ఈ ప్రేమకథను తీర్చిదిద్దనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పలు విజయవంతమైన చిత్రాలకు సంగీతం అందించిన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చనున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూన్ నెల నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని చిత్ర నిర్మాతలు తెలిపారు. 'బేబీ' చిత్రం తర్వాత ఆనంద్, వైష్ణవి జోడీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ కొత్త సినిమా ఉంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని వారు వెల్లడించారు.

# అభిమాని బయోపిక్‌లో రామ్... 'ఆంధ్రా కింగ్ తాలూకా'గా టైటిల్ ఖరారు

యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన 22వ సినిమా టైటిల్‌ను అభిమానులతో పంచుకున్నారు. గురువారం రామ్ పుట్టినరోజు సందర్భంగా, ఈ చిత్రానికి 'ఆంధ్రా కింగ్ తాలూకా' అనే ఆసక్తికరమైన పేరును ఖరారు చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. పి. మహేశ్ బాబు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఇందులో ఒక థియేటర్‌లో టికెట్ కౌంటర్ వద్ద ఉండే వ్యక్తి, వీఐపీల కోసం టికెట్లు కేటాయిస్తుండగా, రామ్ పోతినేని వచ్చి తనకు 50 టికెట్లు కావాలని అడుగుతారు. ఏ తాలూకా అని అడిగితే, "ఫ్యాన్స్" అని రామ్ చెప్పే డైలాగ్ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

ఈ సినిమా ఒక అభిమాని బయోపిక్ అని చిత్ర యూనిట్ తెలిపింది. "సాగర్ అనే అభిమాని జీవిత కథ ఇది. అభిమానులు సినిమాను ఆరాధిస్తారు, కానీ ఈ సినిమా అభిమానులనే ఆరాధిస్తుంది"




అంటూ నిర్మాణ సంస్థ తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పేర్కొంది. రామ్ పోతినేని ఈ చిత్రంలో సాగర్ అనే అభిమాని పాత్రలో కనిపించనున్నారు.

ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన సూర్య కుమార్ అనే సూపర్ స్టార్‌గా కనిపించనున్నారు. వీరితో పాటు రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వి.టి.వి. గణేష్ వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ సినిమాలో భాగం పంచుకుంటున్నారు.

నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోందని సమాచారం. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, వివేక్-మెర్విన్ ద్వయం సంగీతం సమకూరుస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు.

# చీరందంలో మాళవిక!



కేరళ కుట్టీ మాళవిక మోహనన్ టాలీవుడ్ ఎంట్రీకి ముందే తెలుగు ఆడియన్స్ ని ఊపేస్తోంది. %-%రాజాసాబ్%-% తో టాలీవుడ్ లో లాంచ్ అవుతున్నా? ఆ సినిమా తో సంబంధం లేకుండా క్రేజీ బ్యూటీగా మారిపోతుంది. ఎప్ప టికప్పుడు కొత్త కొత్త ఘాటు పోజులతో ఇంటర్నెంట్ సంచనలంగా మారడంతోనే ఇది సాధ్యమైంది. మాలీవుడ్..బాలీవుడ్ లో ఎలాగూ క్రేజ్ ఉంది. ఆ క్రేజ్ సైతం టాలీవుడ్ కి కలిసొస్తుంది.

రెండు పరిశ్రమల్లో ఇప్పటికే గ్లామర్ గేట్లు తెరిచేసేంది. సందర్భం వచ్చినప్పుడల్లా చిచ్చర పిడుగులా చెలరేగుతుంది. క్లీవేజ్ అందాలతో...థైషోస్ తో యువతని ఆకర్షిస్తుంది. ఇన్ స్టాలో సంచలనంగా మారు తుంది. సంప్రదాయ దుస్తుల్లో కనిపించడం చాలా అరుదు. తాజాగా అమ్మడు చీరందంలో తళుకులీన ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఇందులో అమ్మడు బ్లాక్ అండ్ బ్లాక్ అమ్మడి స్కిన్ టోన్ తళత ళలాడిపోతుంది. చేతిలో మినీ హ్యాండ్ బ్యాగ్ అంతే హైలైట్ అవుతుంది. నలుపు రంగు చీరపై మ్యాచింగ్ అదే రంగు రవిక ధరించి హొయలు పోయింది. చేతిలో స్మార్ట్ ఫోన్ తో సెల్ఫీలు దిగుతూ రకరకాల భంగిమల్లో కెమారాకి ఫోజులిచ్చింది. పెదాలకు ఎర్రని లిప్ స్టిక్.. ఐబ్రోస్ మధ్య లో ఎర్రటి స్టికర్.. చెవులకు ధరించిన బులకాలు మాళవిక అందాన్ని రెట్టింపు చేసాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. మాళవిక సోషల్ మీడియా అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఆ సంగతి పక్కనబెడితే మాళవిక రాజాసాబ్ ఎప్పుడు రిలీజ్ అవుదుందా? అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంది. కొంత మంది భామలు ఆన్ సెట్స్ లో ఉండగానే రెండు..మూడు ఛాన్సులం దుకుంటే? ప్రభాస్ సరసన నటించినా మాళవికకు తెలుగులో కొత్త అవకాశాలు రాలేదు. అయితే బాలీవుడ్ లో మాత్రం ఛాన్సులు బాగానే అందుకుంటుంది.

# నా కథ సినిమాగా వస్తూ చూడాలని ఉంది: భజ్జీ



భారత క్రికెట్ చరిత్రలో అత్యంత గొప్ప బౌలర్లలో హర్భజన్ సింగ్ ఒకరు. తన స్పిన్ బౌలింగ్‌తో పాటు-, కీలక సమయాల్లో బ్యాటింగ్‌తోనూ ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించాడు. 'టర్బనేటర్'గా పిలువబడే హర్భజన్ క్రికెట్ కెరియర్ సినిమాటిక్ గా ఉంటుందని దాన్ని వెండితెరపై చూపిస్తే వర్కవుట్ అవుతుందని కొందరి ఒపీనియన్. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో భజ్జీ తన జీవిత కథ సినిమాగా వస్తే చూడాలని ఉందన్నాడు. అంతేకాకుండా తన రోల్ కు పాత్రకు న్యాయం చేయాలని భావిస్తున్న ఇద్దరు హీరోల పేర్లను వెల్లడించాడు. అందుల్లో ఒకరు విక్కీ కౌశల్ మరొకరు రణవీర్ సింగ్. తన పాత్రకు వీరైతేనే బాగుంటుందని చెబుతున్నాడు. ఇప్పటికే కపిల్ బయోపిక్ 83లో రణ్ వీర్ సింగ్ కపిల్ దేవ్ గా కనిపించాడు. బహుశా ఇదే రన్వీర్ తన పాత్ర కూడా చేస్తే బాగుంటుందని భజ్జీ భావిస్తున్నాడేమో. గతంలో రణవీర్ సింగ్ '83' చిత్రంలో కపిల్ దేవ్ పాత్రలో ఒదిగిపోయి, ఆ పాత్రను ఎంత అద్భుతంగా పోషించగలడో నిరూపించుకున్నాడు. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయం సాధించకపోయినా, రణవీర్ నటనకు మాత్రం ప్రశంసలు దక్కాయి. మరోవైపు, విక్కీ కౌశల్ 'ఛావా' చిత్రంలో తన పాత్రలో సీరియస్ నెస్ ను చూపించాడు. బాక్సాఫీస్ వద్ద రూ. 600 కోట్లకు పైగా వసూలు చేసాడు. హర్భజన్ సింగ్ బయోపిక్‌లో తన పాత్రను ఎవరు పోషిస్తారో, ఆ చిత్రం ఎలా రూపుదిద్దుకుంటు-ందో చూడాలి. విక్కీ కౌశల్ తన ఇంటెన్సిటీతో కాని రణవీర్ సింగ్ తన ఎనర్జీతో భజ్జీ పాత్రలో మెప్పిస్తారో లేరో చూడాలి.

# బెల్లంకొండ శ్రీనివాస్‌పై కేసు నమోదు



టాలీవుడ్ యువ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌పై హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాఫిక్‌లో రాంగ్ రూట్‌లో వెళ్లడమే కాకుండా కానిస్టేబుల్‌తో దురుసుగా ప్రవర్తించారంటూ ఆయనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కాగా, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీ వద్ద శ్రీనివాస్ తన కారులో రాంగ్ రూట్‌లో వచ్చాడంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. కాగా, సదరు హీరోను ట్రాఫిక్ కానిస్టేబుల్ అడ్డుకుని హెచ్చరించారు. రాంగ్ రూట్‌లో ఎలా వస్తారంటూ కానిస్టేబుల్ ప్రశ్నించడంతో శ్రీనివాస్ అక్కడి నుంచి వెనక్కి వెళ్లిపోయారు. ఇక, ప్రస్తుతం ఈ యువ హీరో నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. భైరవం, టైసన్ నాయుడు, హైందవ, కిష్కింధపురి చిత్రాల్లో నటిస్తున్నారు.

# రాజ్‌తో సమంత..

## సతీమణి శ్యామాలి పోస్ట్ వైరల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత వ్యాక్తిగత జీవితం గురించి రోజుకో వార్త వైరల్ అవుతూనే ఉంటోంది. ఎంతో ప్రేమించిన అక్కినేని నాగచైతన్యతో విడాకుల తర్వాత సింగిల్‌గా ఉంటుంది సమంత. నాగచైతన్య రెండో పెళ్లి చేసుకోని హ్యాపి లైఫ్ లీడ్ చేస్తున్నప్పటికి సమంత కూడా రెండో పెళ్లి చేసుకుంటే బాగుంటుందని అభిమానులు, సినీ ప్రియులు కోరుకుంటు-న్నారు. అయితే కొద్ది రోజులుగా దర్శకుడు రాజ్ నిడిమోదుతో తరచు కనిపిస్తోంది సామ్.. ఎక్కడికి వెళ్లిన సమంత పక్కన రాజ్ ఉంటున్నాడు. దీంతో ఆమె వైవాహిక జీవితం పై నెట్టింట రూమర్స్ గట్టిగానే ప్రచారం అవుతున్నాయి. అయితే రాజ్ నిడిమోరుకు ఇప్పటికే పెళ్లి అయ్యింది. ఇలాంటి టైం లో తాజాగా సమంత తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఇందులో రాజ్‌పై సమంత వాలినట్టుగా కనిపిస్తుంది. దీంతో ఈ వార్తలు మరింత పుంజుకున్నాయి. వారి బాండింగ్ రోజు రోజుకి బలపడుతుందిగా అని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఈ ఫోటో సోషల్ మిాడియాలో బాగా వైరల్ అయింది. అయితే తాజాగా రాజ్ సతీమణి శ్యామాలి తాజాగా ఎక్స్ వేదికగా ఒక సందేశాత్మక పోస్ట్ పెట్టింది.. 'నా గురించి ఆలోచించి, విని, మాట్లాడేవారితోపాటు నన్ను కలిసి, నాతో మాట్లాడి నా గురించి రాసే వారందరికి ప్రేమ, ఆశీస్సులు పంపుతున్నా' అనే పోస్ట్ ను ఆమె షేర్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ గా మారింది. కొంతకాలంగా ఎలాంటి పోస్ట్ షేర్ చేయని ఆమె ఉన్నట్టుండి ఇలాంటి సందేశం ఎందుకు షేర్ చేశారా? అని, ఆమె కచ్చితంగా సమంతని ఉద్దేశించే మాట్లాడుతూంది అని కామెంట్ లు విపడుతున్నాయి.

# సరిగమకు ది ప్యారడైజ్ ఆడియో హక్కులు




హిట్ 3తో సూపర్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటంతో పాటలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ఆడియో హక్కులు భారీ ధరకు అమ్ముడుపోయినట్లు తెలుస్తుంది. ప్రముఖ మ్యూజిక్ కంపెనీ సరిగమ మ్యూజిక్ రూ. 18 కోట్లకు 'ది ప్యారడైజ్' ఆడియో రైట్స్‌ని దక్కించుకున్నట్లు సమాచారం. నాని కెరీర్‌లో ఒక సినిమా ఆడియో హక్కులకు ఇంత పెద్ద మొత్తం రావడం ఇదే మొదటిసారని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా విడుదల కాకముందే ఆడియో హక్కులు ఇంత పెద్ద మొత్తానికి అమ్ముడుపోవడం చిత్ర యూనిట్‌కు ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఈ చిత్రం తెలుగుతో పాటు- హిందీ, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ మరియు స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది (2026) మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రం 1980ల కాలంలో హైదరాబాద్‌లో జరిగిన కొన్ని నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు- సమాచారం. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613